ప్రజాశక్తి

శనివారం 15 జులై 2023 5 శ్రీ సత్యసాయి





రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొన్న నాయకులు



క్వారీలో ప్రొక్లైనర్‌తో జరుగుతున్న పనులు

ఆ పంచాయతీలోని గ్రామాలు సైబీరియన్ వలస పక్షులకి వసతి కేంద్రం. ప్రతి ఏడాది వేలాది సైబీరియన్ పక్షులు సంతానోత్పత్తి కోసం ఇక్కడికి వస్తుంటాయి. వాటి సంరక్షణను సైతం ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షిస్తోంది. అయితే ఇటీవల పర్యావరణ, అటవీశాఖల శాఖల అధికారుల నిర్లక్ష్యం ఆ ఎర్రకాళ్ల కొంగలకు శాపంగా మారుతోంది. నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో క్వారీని నిర్వహిస్తుండడంతో వాటి నుంచి వెలువడే మందుగుండు శబ్దాలకు పక్షులు ఆ ప్రాంతానికి రావడమే మానేశాయి. చిలమత్తూరు మండలం వీరాపురం పంచాయతీలోని హుస్సేనాపురం పరిసర గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓ కంకర క్వారీ అటు ప్రజలకు ఇటు విదేశీ విహంగాలకు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది.



క్వారీ భయం...విహంగాలు మాయం..!

- అనుమతులు రద్దైనా క్వారీ నిర్వహణ.?
- సైబీరియన్ వలస పక్షులకి ప్రాణ సంకటం
- పట్టించుకోని మైనింగ్ శాఖ అధికారులు

ప్రజాశక్తి- చిలమత్తూరు

చిలమత్తూరు మండలం వీరాపురం పంచాయతీ సైబీరియన్ పక్షుల విడిది కేంద్రంగా ఉంది. 2007వ సంవత్సరంలో పరిశ్రమల ఏర్పాటు కోసం సెజ్ పేరుతో మండల వ్యాప్తంగా అప్పటి ప్రభుత్వాలు 8844 ఎకరాలను సేకరించే ప్రయత్నం చేశాయి. కాగా పర్యాటక కేంద్రంగా ఉన్న వీరాపురం పంచాయతీ కాలుష్యమయం అవుతుందనే ఉద్దేశంతో ఆ ప్రాంతంలో భూములు సేకరించలేదు. ఇంతటి సున్నితమైన చోట క్వారీ ఏర్పాటుకు ఇటు అటవీ, మైనింగ్ శాఖలు ప్రయివేటు వ్యక్తులకు అనుమతులు ఇచ్చారు. గత రెండేళ్ల క్రితం ఇదే సమస్యపై ప్రజాశక్తిలో "క్వారీ కాదు గోరీ" అనే శీర్షికతో ఓ కథనాన్ని ప్రచురించింది. ఆ కథనానికి స్పందిస్తూ అధికారులు అప్పట్లో క్వారీని రద్దు చేశారు. అయితే ప్రస్తుతం మళ్లీ ఆ క్వారీ పనులు ప్రారంభం అయ్యాయి. అధికారులు వీటికి అనుమతులు ఇచ్చారా? లేక రాజకీయ పలుకుబడితో దీనిని నిర్వహిస్తున్నారో తెలియదని కానీ నిబంధనలకు విరుద్ధంగా గుట్టలు గుట్టను మొత్తం దోచేస్తున్నారు. శ్రీ మారుతి స్టోన్ క్రషర్ పేరుతో నడుపుతున్న ఈ క్వారీకి ఇరు వైపుల ఆనుకుని రెండు చెరువులు ఉన్నాయి గతంలో వీటిలోకి ఆహారానికి వచ్చే వీరాపురం పక్షులు క్వారీలో జరుగుతున్న పేళుళ్ల శబ్దానికి అటుగా రావడం మానేసినట్లు హుస్సేన్‌పురం గ్రామస్తులు చెబుతున్నారు. గుట్ట నుంచి బండరాళ్లను బద్దలు కొట్టడానికి పేలుడు పదార్థాలు వాడటం కారణంగా ఈ శబ్దానికి అటవీ ప్రాణులకు సైతం ప్రాణపాయంగా మారింది. దీని కారణంగా సైబీరియన్ పక్షుల మనుగడ ప్రశ్నర్థకంగా మారింది.



క్వారీలో జరుగుతున్న పనులు



పని ప్రదేశంలో పేలుడు పదార్థాలు

రద్దు చేసిన దానికి అనుమతులు ఎలా ఇచ్చారు.?

గత రెండేళ్ల క్రితం మైనింగ్ అదికారులు ఇటు అటవీశాఖ అదికారులు ఈ క్వారీని సీజ్ చేసినట్లు అప్పట్లో వెల్లడించారు. క్వారీ సీజ్‌లో ఉన్నా గత 6 నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా లక్షలాది రూపాయలు విలువజేసే కంకరను కర్నాటక ప్రాంతానికి ఇక్కడ నుంచి చేరవేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాంతంలో పరిశీలన చేస్తే యథేచ్ఛగా క్వారీ కంకర్ మిషన్ నడుస్తున్న దృశ్యాలు కన్పిస్తాయి. కంకర ధరల పట్టికను కూడా అక్కడ ఏర్పాటు చేయడం గమనార్హం. ఇంత జరుగుతున్నా సంబందిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని సమీప గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. క్వారీ నిర్వహణకు మళ్లీ అనుమతులు ఇచ్చారా.? అన్నదానిపై కూడా అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. ఒకసారి సున్నితమైన ప్రదేశం అని నిర్ధారించి అనుమతులు రద్దు చేసిన క్వారీకి మళ్లీ అనుమతలు ఎలా ఇచ్చారన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది. ఈ విషయంపై వివరణ కోరేందుకు అటవీ శాఖ అధికారిని ప్రజాశక్తి ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

కృత్రిమ చర్యలే ప్రకృతి వైపరిత్యాలకు కారణమా..!

ఈ మధ్య కాలంలో విపరీతమైన గాలుల కారణంగా వీరాపురం గ్రామంలో అతిథి పక్షులు, వాటి పిల్లలు పదుల సంఖ్యలో మత్యువాత పడ్డాయి. ఇది ప్రకతి వైపరిత్యం అనడం కన్న వాతావరణం కాలుష్యం వల్ల పర్యవరణంలో వచ్చిన మార్పు అని పర్యావరణ ప్రేమికులు అప్పట్లో విమర్శించారు. వాతావరణ సమతుల్యతకు తోడ్పాటు నిచ్చే కొండలు గుట్టలను అక్కడ ఉన్న చెట్లు నేలమట్టం చేయడంతో పాటు పేలుడు పదార్థాలు వాడి గాలీ కాలుష్యం చేయడం కూడా కారణాలుగా ఉన్నాయి.

ముగిసిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

పలు అంశాలపై తీర్మానాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం నగరంలో మూడు రోజుల పాటు జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఈనెల 12న అనంతపురం నగరంలోని తపోవనం వద్దనున్న రేడియెంట్ ఫంక్షన్ హాలులో ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలోని ముఖ్య నాయకులందరూ ఇందులో పాల్గొన్నారు. వీరితోపాటు సిపిఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎంఎ. బేబిలు ముఖ్య అతిథిలుగా హజరయ్యారు. సమావేశాల్లో రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులతోపాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ, కార్మిక సమస్యలపైనా మూడు రోజుల పాటు సమావేశాల్లో చర్చించారు. వీటిపై పలు తీర్మానాలను సైతం చేశారు. ప్రధానంగా దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగానున్న యూనిఫామ్ సివిల్ కోడ్ అంశంపైనా చర్చించారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను బిజెపి మత కోణంలో అమలు చేసే ప్రయత్నం చేస్తున్నట్టు చర్చల్లో వచ్చింది. దీనిపై రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల వైఖరులను తప్పుబట్టింది. ఇప్పటికైనా ఆ పార్టీలు యుసిసిపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సమావేశంలో డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్రం విభజన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్న అంశం చర్చకొచ్చింది. దీనిపై సెప్టంబర్, అక్టోబర్ మాసాల్లో రాజకీయ ప్రచారోద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్టు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యపై చర్చించారు. ఇది వరకే ఈ సమస్యపై సిపిఎం నిర్వాసిత ప్రాంతాల్లో పాదయాత్రలు చేపట్టిన విషయం తెలిసిందే. నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేయడమే కాకుండా నిధులు విడుదల చేయాలని కోరుతూ పార్లమెంటు శీతాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు. పునరావసం కింద రూ.30 వేల కోట్లు విడుదల చేయాలని కేంద్రంపై ఒత్తిడి చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వాసితుల కోసం కేంద్రంపై పోరాటం చేయాలని కోరారు. అసైన్డు భూముల అన్యాక్రాంతం అవడంపైనా ఈ కమిటీలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసైన్డు భూములను 20 సంవత్సరాలు దాటితే అమ్ముకోవచ్చునని నిర్ణయించింది. దీనిపై రాష్ట్ర కమిటీలో చర్చించినట్టు శ్రీనివాసరావు తెలిపారు. కొంతమంది భూస్వామ్యులు, రియల్టర్లు అక్రమార్కులు ఐదారు లక్షల ఎకరాలను కాజేశారని ఈ భూములను పేదలకు పంచాలని అవసరమైతే భూపోరాటం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలపైనా కమిటీలో చర్చించారు. ఇలా కీలకమైన అనేక అంశాలపై మూడు రోజుల సమావేశాల్లో చర్చించారు. అదే సందర్భంలో స్థానికంగా ఇతర కార్యక్రమాలను సిపిఎం జిల్లా కమిటీ చేపట్టింది. బుధవారం రోజు సాయంత్రం వామపక్ష నాయకులు, సానుభూతిపరులు, మేధావులతో సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ.బేబితో ముఖాముఖి నిర్వహించారు. ఇందులో 'వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి- కేరళ ప్రభుత్వ నమూనా' అన్న అంశంపై చర్చించారు. కేరళలో ప్రత్యామ్నాయ విధానాలను ఏ రకంగా అమలు జరపడం ద్వారా మానవ అభివృద్ధి సూచికల్లో మెరుగ్గా ఉందో బేబి వివరించారు. ఇక రెండో రోజు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఇందులో బేబితోపాటు, బివిరాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ తదితరులు పాల్గొన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఈ సభలో ప్రస్తావించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. మొత్తంగా మూడు రోజుల సమావేశాలు విజయంతంగా ముగిశాయి.

ఎఒ పనితీరు బాలేదు..

ఎంపిపి భర్త విజయరంగేగౌడ్

ప్రజాశక్తి-రొళ్ల

మండల వ్యవసాయ అధికారి(ఎఒ) పని తీరు బాగోలేదని ఎంపిపి కవిత భర్త విజయరంగేగౌడ్ ఆరోపించారు. ఆమె 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో పాల్గొనక పోవడంతో పాటు ఆర్‌బికె అసిస్టెంట్లను పాల్గొనవద్దని ఆదేశిస్తోందని మండిపడ్డారు. కొన్ని పంచాయతీల్లో విత్తన వేరుశనగను అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో కలిసి పంచాయితీ హెడ్ క్వార్టర్స్‌లో కాకుండా వేరే చోట పెట్టి లబ్ధిదారులతో కుమ్మక్కై దారి మళ్లించారని ఆరోపణలు చేశారు. కార్యాలయానికి వేళకు హాజరు కారని, ఫర్టిలైజర్ షాపు లైసెన్స్ కోసం వెళ్తే రూ. 60 వేలు డిమాండ్ చేశారని బాధితులు ఎంపిపి కవితకు ఫిర్యాదు చేశారన్నారు. వీటిపై ఎఒ రాజ్యలక్ష్మిని వివరణ కోరగా మండలంలో నిర్వహించిన ప్రతి జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటున్నామని, ఫ్రీ కిట్స్ మండలానికి 200 వచ్చాయని, అందులో 50 పంపిణీ చేశామని, మిగిలిన వాటిని త్వరలోనే రైతులకు పంపిణీ చేస్తామన్నారు. ఎంపిపి భర్త తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎఒ తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిలో దంత వైద్యసేవలు

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ఇక నుంచి దంత వైద్య సేవలు అందుబాటు లోకి వచ్చాయని వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో దంత చికిత్స చేయడానికి రూ. 2.3 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన ఛైర్‌ను శుక్రవారం ఆసుపత్రి ఛైర్మన్ చింతా రామచంద్రారెడ్డి, వైద్యాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దంత చికిత్స చేయడానికి ప్రభుత్వం నూతనంగా ఛైర్ మంజూరు చేసిందన్నారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్, దంత వైద్య నిపుణులు, జనరల్ నిపుణులు అందుబాటులో ఉన్నారన్నారు. రోగులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు పావని, వేణుగోపాల్, వినోద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ హెచ్‌ఎంకు వీడ్కోలు

రొద్దం : మండల పరిధిలోని దొడఘట్ట ఎంపియుపి పాఠశాల హెచ్‌ఎం ముత్యాలప్ప బదిలీపై వెళ్తుండగా శుక్రవారం వీడ్కోలు పలికారు. ఆయన ఈ పాఠశాలలో పదేళ్ల పనిచేశారు. గత నెలలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చెన్నేకొత్తపల్లి మండలంలోని న్యామద్దల పాఠశాలకు వెళ్తుండడంతో సహ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తు లు మాట్లాడుతూ ముత్యాలప్ప సేవలను మరువలేమని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం హరీష్, ఉపాధ్యాయులు తేజ, రమేష్‌బాబు, పాఠశాల కమిటీ ఛైర్మన్ రాయిడు, వార్డు మెంబర్ దుర్గప్ప, నరసింహమూర్తి, శంకర్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం ముత్యాలప్పను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధి పనులు పూర్తిచేసే బాధ్యత అధికారులదే

- సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

అధికారులు అభివద్ధి పనులను బాధ్యతగా తీసుకుని, అనుకున్న సమయంలోపు వాటిని పూర్తి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర కార్మిక ఉపాధి ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పుట్టపర్తి నియోజకవర్గం అభివద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ టిఎస్‌చేతన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నవరత్నాల ద్వారా పూర్తిస్థాయి అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వచ్చిన సమస్యలను తిరిగి నిర్వహించే సమయానికి పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా అవినీతి జరగరాదన్నారు. జిల్లా అభివద్ధి కోసం పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చే సమావేశం నాటికి ప్రగతి కనిపించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఈ జిల్లాకు రావాల్సిన నిధులను సిపిఒలు సంప్రదించి రాబట్టాలన్నారు. నియోజకవర్గంలో రూ.25 కోట్లతో 412 సిసి రోడ్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు అధికారులందరూ సమిష్టిగా పనిచేసి పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలో 193 చెరువులకు నీరు అందించేందుకు భూ సేకరణ చేపట్టాలన్నారు. గాజుకుంటపల్లి, నల్లమాడలో నిర్మించే రిజర్వాయర్లకు భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. ముదిగుబ్బ నుంచి బుక్కపట్నం వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు వేగవంతంగా జరగాలన్నారు. అక్టోబర్ నాటికి ఈ పనులు పూర్తి కావాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి దీనిపై సమావేశం నిర్వహించాలన్నారు. ఎన్‌హెచ్ 716జి రహదారిలో జంక్షన్ ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలన్నారు. లో వోల్టేజ్‌తో విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని వచ్చే అక్టోబర్ నాటికి జగరాజుపల్లి, కుంట్లపల్లి, నల్లమాడలో సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. నియోజవర్గంలో అవసరమైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. నల్లమాడలో మార్కెట్ యార్డ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో 25 వేల ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని అవి పూర్తి చేయాలన్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి సత్యసాయి మహాసమాధిని సందర్శించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ కొండయ్య, ఎడిసిసి బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మీ నరసమ్మ ఆర్డీవోలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, సిపిఒ విజయ్‌కుమార్, గహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్‌ఈ గోపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిపిఒ విజయ్ కుమార్, డ్వామా పీడీ రామాంజనేయులుతో పాటు తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి గమ్మనూరు జయరాం

చంద్రబాబును కలిసిన మడకశిర నాయకులు

ప్రజాశక్తి-మడకశిర

మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మడకశిర నియోజకవర్గ నాయకులు పార్టీ అధినేత చంద్రబాబును కలిశారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మడకశిర నియోజకవర్గ సమీక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ ఇన్‌ఛార్జి తిప్పేస్వామి నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పని చేయా లని నాయకులకు సూచించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి జెండా ఎగుర వేయాలని మండలాల కన్వీనర్లు, నాయకులకు దిశా నిర్ధేశం చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిఎన్‌టియుసి కార్యదర్శి గురుమూర్తి, అగలి జెడ్పిటిసి ఉమేష్, మండలాల కన్వీనర్లు మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, కుమారస్వామి, మనోహర్, గణేష్, లక్ష్మీనారాయణ, నాయ కులు నరసింహమూర్తి, శివరుద్రప్ప, కృష్ణమూర్తి, తిప్పేస్వామి, కంచుయాదవ్ పాల్గొన్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న నాయకులు

విజయవాడలో వెలసిన కనకదుర్గమ్మను గుండుమల తిప్పేస్వామి శుక్రవారం దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, గురుమూర్తి, మండలాల కన్వీనర్లు, నాయకులు ఉన్నారు.



చంద్రబాబును కలిసిన గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గ నాయకులు

డంపింగ్ యార్డు తరలించకపోతే న్యాయ పోరాటాలకు సిద్ధం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ పరిధిలో అహమ్మద్ నగర్, శ్రీ సత్య సాయి నగర్‌లో ఉర్దూ పాఠశాలకు ఆనుకుని ఉన్న డంపింగ్ యార్డును మున్సిపల్ అధికారులు వెంటనే తరలించిక పోతే న్యాయ పోరాటాలకు సిద్ధం అవుతామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. డంపింగ్ యార్డును వైద్యులు వెంకట రమణతో కలిసి ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో, స్థానికులతో సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒపిడిఆర్ శ్రీనివాసులు, ఉమర్ ఫారూఖ్ ఖాన్, చైతన్య గంగిరెడ్డి, వైద్యులు వెంకటరమణ మాట్లాడుతు డంపింగ్ యార్డు నుంచి దుర్వాసన వెదజల్లుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యంగా ఆకతాయిలు యార్డుకు నిప్పు పెట్టడంతో వచ్చే దట్టమైన పొగ ఈ ప్రాంతం మొత్తం అలుముకుంటుండడంతో స్థానికంగా ఉండే వృద్ధులు, పిల్లలు శ్వాస కోశ వ్యాధులతో బాధపడాల్సి వస్తోందన్నారు. రూరల్ మండలంలో డంపింగ్ యార్డును మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారని అయితే పట్టణంలో లభించే చెత్తను అక్కడికి తరలించకుండా పాత డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారన్నారు. ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డును వెంటనే ఇక్కడి నుంచి తరలించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని న్యాయ పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, స్థానికులు సాదిక్, సనావుల్లా, కార్మిక నాయకుడు రవికుమార్. గోపాలకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు జాబ్‌మేళా వరం

ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రజాశక్తి -పెనుకొండ

నిరుద్యోగులకు జాబ్‌మేళా ఒక వరం అని పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పిఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాబ్‌మేళాకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బహుళ జాతి కంపెనీల్లో సైతం నిరుద్యోగులు రాణించే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయప్ప, సీడాప్ జెడిఎం సూర్యనారాయణ, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ఎస్‌కె అబ్దుల్ ఖయూం నిరుద్యోగులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ గురించి వివరించారు. జాబ్‌మేళాకు 522 మంది హాజరవగా 228 మంది ఎంపిక కావడంతో వారికి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గీతారామ్మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ ఉమర్‌ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవ, కౌన్సిలర్లు రామాంజనేయులు, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు ఓబులేసు, రంగనాయకులు, అధ్యాపకులు చెన్నారెడ్డి, డా. ప్రతాప్, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాఫ్ సిబ్బంది, 12 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే తిప్పేస్వామి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమం పథకాలు అందించిన గొప్ప చరిత్ర వైసిపి ప్రభు త్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ మరువపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. దేశంలోనే ఎన్నికల మేనిఫెస్టోని వంద శాతం అమలు చేసిన ఏకైక సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు జీవితమంతా పెత్తందారుల బాగోగుల కోసమే పని చేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఒక్కలిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నలిని రంగేగౌడ్, సింగిల్‌విండో అధ్యక్షులు రామిరెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు బిఎల్ రామకృష్ణ, నాగరాజుగౌడ్, ఎంపిపి కవితా సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి సరోజమ్మ గారి మూర్తి, సర్పంచులు ప్రభావతి దేవలనాయక్, హనుమంతగౌడ్,గీత అంజన్‌మూర్తి, ఎంపిటిసిలు, శ్రీరామ్‌రెడ్డి, ఎన్‌ఎన్ మూర్తి, గోపాల్‌నాయక్, మల్లేషప్ప, దివాకర్, సచివాలయ కన్వీనర్లు నారాయణస్వామి, నాగరాజు, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆశా'ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-మడకశిర రూరల్

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని గుండమల పిహెచ్‌సి వద్ద మడకశిర మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌కు ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌభాగ్య మాట్లాడుతూ పని భారం తగ్గింపు, సంబంధం లేని పనులు చేయించకూడదు, అధికారుల వేధింపులు ఆపాలి, ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్స్ అమలు, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్, రూ. 26 వేల వేతనం తదితర డిమాండ్లతో ఈ నెల 18న డిఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జ్ఞానమ్మ, లలితమ్మ, పాల్గొన్నారు.

దాదులూరులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-కనగానపల్లి

టిడిపి ప్రకటించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకాలతో రాష్ట్రంలో ఉన్న మహిళల జీవితాల్లో పెనుమార్పులు రానున్నాయని రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, మండల కన్వీనర్ యాతం పోతలయ్య పేర్కొన్నారు. 'భవిష్య త్తుకు గ్యారెంటీ' ప్రచారంలో భాగంగా శుక్రవారం వారు మండల పరిధిలోని దాదులూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో నాయకులు ముకుందనాయుడు, సుధాకర్‌చౌదరి, నరసింహులు, మల్లేష్, లింగమయ్య, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'సెయింట్ మేరీ' పూర్వ విద్యార్థులకు సన్మానం


పూర్వపు విద్యార్థులను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

ప్రజాశక్తి - కదిరి టౌన్
జాతీయ నీట్ ప్రవేశాల కొరకు రాసిన పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన సెయింట్ మేరీ స్కూల్ పూర్వపు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం తరపున శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డువద్ద గల సెయింట్ మేరీ స్కూల్లో గతంలో నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు చదివిన విద్యార్థులు ఫైజా సమ్మరియన్ నీట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 60 ర్యాంక్ సాధించింది. జ్యోతి లాల్ చవాన్ ఆల్ ఇండియా లో 119 వ ర్యాంక్, భువనేశ్వర్ రెడ్డి 2258 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంక్, అభినవ్, మిక్షిత్ నీట్ లో రాణించారు. తమ విద్యాసంస్థలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఇంతటి ఘనవిజయం సాధించడంతో సెయింట్ మేరీ స్కూల్ మేనేజర్ ఫులేమ, ప్రిన్సిపాల్ మెర్సీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు జాతీయ రాష్ట్రస్థాయిలో మంచి మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. తమ సంస్థకు గర్వకారణం అని అన్నారు. నీట్‌లో రాణించిన విద్యార్థులు మాట్లాడుతూ నర్సరీ నుండి చదువు పట్ల శ్రద్ధ పెట్టి మంచి ఆలోచన విధానాలతో నూతన వరవడిని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరేందుకు తమ లక్ష్యానికి అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. అనంతరం యాజమాన్యం తరపున వారిని సన్మానించి మెమోంటోలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవిత్ర, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

'కుటుంబ వైద్యుడు' విధానంపై ప్రత్యేక చర్యలు


వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్
జిల్లాలో కుటుంబ వైద్య విధానం పై ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ లో పాల్గొన్న కలెక్టరు కుటుంబ వైద్యుడు విధానంపై తీసుకున్న చర్యల గురించి వివరించారు. విజయవాడ సి ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. వైద్య, శ్రీ శిశు సంక్షేమంలోని పథకాలు, ఎస్ టి జి ఇండికేటర్, విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా కుటుంబ వైద్యుడు విధానం చేపడుతున్నామన్నారు. జిల్లాలో రక్తం తక్కువ ఉన్న గర్భిణులను డాక్టర్లు పరీక్షిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 50 శాతం పరీక్షించడం జరిగిందని ఈ నెలాఖరుకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేస్తామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద గ్రీవెన్స్ ను త్వరగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టరు క్రిష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎంటి. నాయక్, ఐసిడిఎస్ పీడీ లక్ష్మి కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అగ్ని ప్రమాదంలో రూ. 2 లక్షల ఆస్తి నష్టం

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి పెద్ద తండాలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. 2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. గ్రామానికి చెందిన రాజు నాయక్ రేకుల షెడ్‌లో ఉదయం ఆకతాయిల చేష్టల వలన అగ్ని ప్రమాదం సంభవించి అందులో ఉన్న సామాగ్రి కాలి బూడిదైనట్లు బాధితుడు తెలిపారు. ఫైర్ సిబ్బంది వచ్చేసరికి లోపే రేకుల షెడ్ లో ఇంటి నిర్మాణం కోసం ఉంచిన కట్టె సామాగ్రి, బియ్యం బస్తాలు, ఇతర సామాగ్రి కాలిపోవడంతో దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిలిందని బాధితులు వాపోయారు. బాధితుడికి ఆదుకోవాలని గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్ నాయక్, ఆనంద్ నాయక్, శ్రీనివాస్ నాయక్. మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, వెంకటరమణ నాయక్ కోరారు. ఈ మేరకు పుట్టపర్తి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా ... యువకుడు మృతి

పరిగి : మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనలో యువకుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ... పరిగి మండల కేంద్రంలోని పార్టీ హౌసెస్ సీతారాంపురం కాలనీకి చెందిన బాబు అనే యువకుడు గ్రామానికి చెందిన అంజి అనే వ్యక్తికి చెందిన ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా వెళుతుండేవాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ట్రాక్టర్‌ను ఒక ప్రైవేట్ స్థలంలో పార్కింగ్ చేయడానికి వెళుతున్న సమయంలో అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బాబు(21) అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. జెసిబి సాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

మహిళ ఆత్మహత్య

రొద్దం : మండల పరిధిలోని భూచర్ల గ్రామానికి చెందిన కాపు ఆది లక్ష్మమ్మ గురువారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలు.. ఆదిలక్ష్మి భర్త మృతిచెందాడు. ఆమెకు ఒక కుమార్తె, ఒక కుమారుడు సంతానం. వ్యవసాయం, ఇతర పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. వ్యవసాయంలో నష్టాలు, నూతనంగా ఇల్లు నిర్మించటం వల్ల అప్పులు అధికమయ్యాయి. కూతురు భర్త వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అల్లుడు వైద్య ఖర్చులకు అప్పులు చేశారు. కూతురికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం వారి పోషణ ఆమె చూసుకోవాల్సి రావడం, తదితర కారణాలతో ఆమె జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘట నా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని బంధువులకు అప్పజెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

మడకశిర : మండల పరిధిలోని గోవిందాపురం సమీపంలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో రంగారెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. పాల వ్యాపారి రంగారెడ్డి ద్విచక్ర వాహనంపై గోవిందాపురం నుంచి మడకశిరకు వెళ్తుండగా కోతులగుట్ట రహదారి నుంచి వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

రాగి పంట సాగు లాభదాయకం

కొత్తచెరువు : మండలంలోని బోరు బావుల కింద రైతులు రాగి పంటను సాగు చేసుకోవాలని అగ్రి అడ్వైజర్ మండల కమిటీ చైర్మన్ ప్రమీల శ్యాంసుందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి నటరాజు కోరారు. స్థానికవ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల అగ్రి అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని ఆర్‌బికె సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గంగాదేవి శంకర్, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

ధర్మవరంటౌన్ : పట్టణంలోని సాయి నగర్ లోగల షిరిడి సాయిబాబా ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మిని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం తరపున ఆలయ కమిటీ అధ్యక్షుడు బంధనాథం సూర్య ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైసిపి నాయకులు

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తికి విచ్చేసిన రాష్ట్ర కార్మిక ఉపాధి ఫ్యాక్టరీస్ శాఖ మంత్రి గుమ్మనూరు సుదర్శను స్థానిక వైసిపి నాయకులు కలిశారు. ప్రశాంతి నిలయంలోని శాంతిభవనంలో జెడ్పీటీసీ లక్ష్మీనరసమ్మ, మాజీ మండల కన్వీనర్ గంగాధర్, వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపాల్, పెడపల్లి శ్రీనివాస నాయక్, రాష్ట్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ నాయకుడు తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో గిరిజనుల అభ్యున్నతికి కృషి చేయాలని మంత్రిని కోరారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి తండాలలో మౌలిక వసతులకు పెద్దపీట వేయాలని కోరారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

చిలమత్తూరు : రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు వాహనాలకు రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా తెల్లవారు జామున ఎడ్ల బండ్ల ద్వార ఇసుకను తరలిస్తుంటారు. వాటికి ఎలాంటి టార్చ్, బల్బులు లేకపోవడం కారణంగా ప్రమాదం జరగడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఇది గమనించిన ఎస్ఐ శ్రీనివాసులు ఎడ్ల బండ్లకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు నివారించేందుకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

కొత్తచెరువు : మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో నాగిరెడ్డి తెలిపారు 2022 ఏప్రిల్ నుండి 2023 మార్చి 31 వరకు జరిగిన ఉపాధి పనులపై ఎస్ఆర్‌పి కాంతయ్య ఆధ్వర్యంలో డిఆర్‌పిలు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా జరిగిన ఉపాధి పనులకు రూ2.90 కోట్ల రూపాయలు వెచ్చించారని అన్నారు. పంచాయతీ రాజ్ కింద రూ.3.50 కోట్ల పనులు నిర్వహించారన్నారు. ఈ పనులను తనిఖీ చేసి ఇచ్చిన నివేదికను ఈ నెల 16న ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగే సామాజిక తనిఖీ ప్రజావేదికలో వెల్లడిస్తున్నట్లు చెప్పారు.

కోదండరామస్వామి సన్నిధిలో వైద్య విద్యార్థులు

మడకశిర : తిరుపతి నగరంలోని ఆయుర్వేద మెడికల్ కళాశాల విద్యార్థులు శుక్రవారం వైఎస్ఆర్ జిల్లాలో ని కోదండరామస్వామి(ఏకశిలా నగరం ఒంటిమిట్ట దేవాలయం) ఆలయాన్ని సందర్శించారు. అలాగే ఒంటిమిట్ట ఆలయ చరిత్ర, విశిష్టతను తెలుసుకొన్నారు.


కోదండరామస్వామి ఆలయం వద్ద విద్యార్థినులు

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-హిందూపురం
వారిధి చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వీడీ రోడ్డు సమీపంలో గల చిన్మయ పాఠశాల విద్యార్థులకు రూ.25వేల విలువజేసే పుస్తకాలను శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నిమ్మకాయల రాము, డీఆర్డీ శ్రీకాంత్, మంజునాథ్, చంద్ర, పవన్, చరణ్, విజయ్, మహేష్, నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ, రూప లేఖ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ ప్రధానం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్
పోలీసు సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించాలని వారికి క్రమశిక్షణ ప్రధానమని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు.
పుట్టపర్తిలోని పోలీసు పరేడ్ మైదానంలో ఎఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మరియు పుట్టపర్తి అర్బన్, రూరల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో శుక్రవారం నిర్వహించిన పరేడ్ ను జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ అనేది క్రమ శిక్షణకు నిదర్శనం అని, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో పరేడ్ కి ఎంతో అవశ్యకత ఉందని అన్నారు. సిబ్బంది అందరూ నెలలో కనీసం రెండు సార్లు అయినా పరేడ్ లో పాల్గొనేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా పోలీసులు ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం మెరుగుదల కోసం ప్రతీరోజూ గ్రౌండు, ప్రాక్టీస్ మరవద్దని సూచించారు. అనంతరం సౌత్రన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ అధ్వర్యంలో జిల్లాలోని హోంగార్డులు పరేడ్ నిర్వహించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.విష్ణు, ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, ఆర్ ఐ లు టైటస్, శ్రీశైలం రెడ్డి, నారాయణ, అర్ఎస్ఐలు, ఎఆర్ సిబ్బంది, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీస్ బ్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ రాజకీయ అజ్ఞాని : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-హిందూపురం
పవన్ కళ్యాణ్ ఓ రాజకీయ అజ్ఞాని అని రాజకీయాలపై అవగాహన లేకుండా సమాజంపై బాధ్యత లేని వ్యక్తిగా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ విమర్శించారు. శుక్రవారం హిందూపురం పట్టణంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ ఇక్బాల్ పాల్గొన్నారు. ఏడవ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఫయాజ్ నివాసంలో ఆయన మాట్లాడుతు ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటున్న వాలంటీర్ వ్యవస్థను దెబ్బతీసేందుకు టీడీపితో కుట్ర పన్ని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థ గురించి కేంద్రం, ఇతర రాష్ట్రాలు మెచ్చుకుని ఆదర్శంగా తీసుకుంటుంటే ఈ వ్యవస్థ గురించి చులకనగా మాట్లాడడం దారుణమన్నారు. అధికార పార్టీపై ప్రతిపక్షాల విమర్శలు సహజమని అయితే అవి నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యవస్థలను ధ్వంసం చేసేలా ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీ, అయూబ్ కిరోసిన్ బాబు, కో ఆప్షన్ మెంబర్ రహమత్, వైసీపీ నాయకులు లతీఫ్ సెట్, సోమశేఖర్ రెడ్డి, మార్కెట్ చాంద్‌బాషా, ఇలియాజ్, రమణ తదితరులు పాల్గొన్నారు.


ముస్లీం నేతలతో ఎమ్మెల్సీ ఇక్బాల్

'రైతు దగాకోరు వైసిపి'


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న 'గోనుగుంట్ల'

ప్రజాశక్తి ధర్మవరం టౌన్
రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టితో పంట కోల్పోయి తీవ్రంగా నష్టపోతే క్రాప్ ఇన్సూరెన్స్ లో తీవ్ర అన్యాయం చేసి రైతు దగాకోరు సీఎంగా జగన్ పేరుతెచ్చుకున్నారని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. శుక్రవారం ధర్మవరంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రైతులకు చేసింది ఏమీలేదన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన క్రాప్ ఇన్సూరెన్స్ లో రైతులను సీఎంజగన్ నట్టేట ముంచారన్నారు. అత్యధికంగా సాగుచేసిన వేరుశెనగపంటకు క్రాప్ ఇన్సూరెన్స్ మంజూరుచేయకుండా రైతులను మోసం చేశారన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు వేరుశెనగ పంటకు ఒక్కరూపాయి కూడా మంజూరుచేయలేదని మండిపడ్డారు. ఇక ధర్మవరం, తాడిమర్రి మండలాలకు వేరుశెనగకు కేవలం రూ.130 మంజూరు చేయడం బాధాకరమన్నారు. దీనిని బట్టి చూస్తుంటే రైతులంటే జగన్ కు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోందన్నారు. ఎకరాకు ప్రతి రైతు రూ.15 వేలు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. ఎక్కడా కొత్త లైన్లు వేయకుండా పాత లైన్లని వాడి బిల్లులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మోడీ, చంద్రబాబు ఉమ్మడి జిల్లాకు కియా కంపెనీని తీసుకువచ్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక వారు అడిగే కప్పం చెల్లించకలేక కంపెనీలో పారిపోయాయని విమర్శించారు. అదేవిధంగా ఇసుక, లిక్కర్, కంకర, గంజాయి, ఎర్రచందనం ద్వారా దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికలలో రాష్ట్రం బాగుపడాలంటే ఆలోచించి ఓటు వేయాలన్నారు. అదేవిధంగా ధర్మవరంపట్టణంలో ఇళ్లపట్టాలు ఇచ్చి ఆ స్థలంలో పునాది వేసి ఇళ్ల కట్టుకోలేదని అలాంటి పట్టాను రద్దు చేస్తున్నారని విమర్శించారు. లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే హైకోర్టులో కేసు వేసి న్యాయం చేస్తానని గోనుగుంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుదర్శన్ రెడ్డి, డిష్‌రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, తుంపర్తి పరమేశ్, దుస్సాక్రిష్ణ, నబీరసూల్, ముదిగుబ్బమండల నాయకులు దేవేంద్రరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తాం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్
నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఓటరు సర్వేను పగడ్బందీగా బిఎల్ఓల చేత నిర్వహిస్తామని ఆర్డీవో తిప్పే నాయక్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాఉతూ రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలను వివరించారు. ఈ నెల 21వ తేదీ నుంచి ఆగస్టు 20వ తేదీ వరకు నెల రోజులపాటు నియోజకవర్గంలో బిఎల్ఓల చేత ఓటరు సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తొలగింపులు, చేర్పులు, మార్పులు, తదితర అంశాల్లో బిఎల్ఓలకు శిక్షణను ఇచ్చామన్నారు. 1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన వారి ఓట్లను ఇంతవరకు తొలగించలేదని, ఇ ళ్ల మార్పులో ఉన్న వారివి కూడా రెండు చోట్ల ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తహశీల్దార్ యుగేశ్వరి దేవి, తాడిమర్రి డిటి భాస్కర్ రెడ్డి, ఎన్నికల తహశీల్దార్ అనిల్ కుమార్ రెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్‌తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోండి

తనకల్లు: వైసిపి నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని టిడిపి నాయకులు సూచించారు. మండల కేంద్రంలోని టైలరింగ్ సెంటర్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడారు. ఈసందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అబద్దాలతో, అసత్య ప్రచారాలతో, అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. ప్రజల మనసుల్లో అభద్రతాభావాన్ని సష్టించడానికి అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్రఅధ్యక్షులు అచ్చెం నాయుడు పేరుతో ఒక నకిలీ లెటర్ ప్యాడ్ ను సష్టించి వివాదాలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ ప్రశాంత్ కిషోర్ ఆదేశాల మేరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ని కించపరిచడానికి గందరగోళం సృష్టించడానికి వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రతి ఒక్క కార్యకర్త అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మహబూబ్ బాషా, నాగేంద్రప్రసాద్, ఉత్తన్న నాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లికార్జున, వార్డ్ మెంబర్ దామోదర్, శ్రీధర్ రెడ్డి, ఫకీర్ సాబ్, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుతో ప్రయోజనం

పుట్టపర్తి రూరల్: చిరుధాన్యాల సాగుతో ఎంతో ప్రయోజనంగా ఉందని జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు అవుటాల రమణారెడ్డి అన్నారు. పుట్టపర్తి మండల వ్యవసాయ కార్యాలయం లో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి,మండల అగ్రి అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మండల స్థాయి అధికారులు,గ్రామస్థాయి అగ్రి అడ్వైజర్ బోర్డ్ మెంబర్లు, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ రైతులకు చిరుధాన్యాలపై ఆసక్తి కలిగేలా అవగాహన కల్పించాలని చెప్పారు. వీటి వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బత్తలపల్లి : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అనంతరూరల్ స్కూల్, వడ్డెర వీధిలో గుర్ మార్నింగ్-ధర్మవరం. కార్యక్రమాన్ని ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరామి రెడ్డి, రామ్ భూపాల్ రెడ్డి, సాకే గోపాల్, సంద్రా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

పొగాకు వాడకం, నియంత్రణపై అవగాహన

నల్లచెరువు : పొగాకు వాడకం, నియంత్రణపై మండల కేంద్రంలో స్థానిక పభుత్వ ఆసుపత్రి వైద్యాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. సిగరెట్ బీడీలు తాగడం వల్ల కలిగే దుష్ఫలితాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు. డాక్టర్ ఐనుద్దీన్, డాక్టర్ నాగార్జున రెడ్డి, సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, అడిక్షన్ సోషల్ వర్కర్ శమంతకమణి. టీబీ విభాగం సూపర్వైజర్ అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల తనిఖీ

ముదిగుబ్బ, బత్తలపల్లి : ముదిగుబ్బ, బత్తలపల్లి పోలీస్ స్టేషన్లను ఎస్పీ మాధవ్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈనెల 18న కేంద్రంబృందం పర్యటన ఉన్న సందర్భంగా ముందస్తు తనిఖీ చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ధర్మవరం డీఎస్పీ శ్రీనివాసులు, ముదిగుబ్బ సిఐ కంబగిరి రాముడు, ఎస్ఐ హేమంత్ కుమార్ , బత్తలపల్లి సిఐ ఆరోహణరావు, ఎస్ఐ టివి.శ్రీహర్ష పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యం


ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న సమన్వయకర్త దీపిక

ప్రజాశక్తి, కదిరి టౌన్
పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కంచుకోట, శివాలయం స్ట్రీట్, ఎమ్‌జి రోడ్డు వార్డు సచివాలయాల పరిధిలో, రూరల్ మండలం కదిరి బ్రాహ్మణపల్లి గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పేదవాడికిఉచితంగా ప్రభుత్వ సేవలను అందజేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజీ మున్నిసా సాధిక్, కౌన్సిలర్లు, సర్పంచులుతో పాటు ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ : రూ.20 లక్షల జెడ్పీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ శుక్రవారం భూమి పూజ చేశారు. కదిరి రూరల్ ఎర్రదొడ్డి గంగమ్మ దేవస్థానం వద్ద ఈ పనులను ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ నిధుల నుండి రూ. 20 లక్షల రూపాయలు విడుదల చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని గ్రామస్తులు అన్నారు. నాణ్యతలో ఎటువంటి రాజీలేకుండా నిర్మాణం చేపట్టిన ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి స్థానిక సర్పంచును అబినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటివద్దకే సేవలు అందిస్తున్నట్లు ధర్మవరం ఆర్డీవో తిప్పేనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తంబాపురం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచులు సానే. ఆజయచంద్రారెడ్డి, కంచనగారి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సభకు ముఖ్యఅతిథులుగా ఆర్డీవో తిప్పేనాయక్, తహశీల్దార్ యుగేశ్వరిదేవి, ఈవోఆర్డీ దివాకర్, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపిటీసీలతో పాటు సభ్యులు బొడ్డు నాగేంద్ర, బగ్గిరి బయపరెడ్డి సచివాలయాల మండల కన్వీకర్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా దరఖాస్తు చేసుకున్న వారికి 811 ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో కార్యద నారాయణరెడ్డి, సీతారామిరెడ్డి, బాలిరెడ్డి, రమేష్ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

హిందూపురం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష'కార్యక్రమం ద్వారా పౌరసేవలన్నీ వేగవంతంగా అందుతాయని హిందూపురం నియోజక సయన్వయ కర్త దీపిక అన్నారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని కోట, బోయపేట సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వైస్‌చైర్మన్ బలరామిరెడ్డితో కలిసి దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతు దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి ప్రభుత్వం లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమానికి పడుతున్న తపన చూస్తుంటే మరో 30 ఏళ్లు ఆయనే పాలిస్తాడనే ధీమా వస్తుందని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ, వార్డు కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, ఆసీఫ్‌వుల్లా, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహశీల్దార్ హసీనా సుల్తాన, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం-5లో శుక్రవారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీ కష్ణ భార్గవ, మున్సిపల్ చైర్మన్ ఫరూక్, వైస్ చైర్మన్ సునీల్, జడ్పీటీసీ శ్రీరాములు, ఎంపీపీ గీతారామ్మోహన్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ నరసింహా, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్దమంతూరు సచివాలయంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు 11 రకాల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అనంతాచారి, డిఎల్‌పిఓ, ఎంపీడీవో రాబర్ట్‌విల్సన్, ఈఓఆర్‌డి కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు, పెద్దమంతూరు సర్పంచి అశ్వర్థమ్మ, ఎంపిటిసి గంగమ్మ, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, చెరుకూ రు సుభాషిణి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని వడిగేపల్లి, నార్సింపల్లి, బూదిలి, పాపిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎంపీడీవో రఘునాథ్‌గుప్తా, సర్పంచుల ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష'పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బూదిలి సర్పంచి రామాంజనేయులు, నార్సింపల్లి, వడిగేపల్లి, బూదిలి సచివాలయాల ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తాడిపత్రి : శేఖర్, సునీత దంపతుల కుమారుడు కుషాల్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని అక్కన్నపల్లి గ్రామంలో ఉన్న రఘూన్సీ వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదానం చేశారు. ఇందులో భాగంగా ఆశ్రమ నిర్వాహకులు జ్యోతిలత, ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి, శివారెడ్డి, బీసీ ఓబులేసు, వరప్రసాద్, హుస్సేన్ బాషా, మాబూవలి తదితరుల ఆధ్వర్యంలో కేక్ కోసం పంచిపెట్టారు.

రజకులకు సబ్సిడీలు ఇవ్వాలి

గుంతకల్లు : రజక వృత్తిదారుల ఆర్థికాభివద్ధికి ప్రభుత్వాలు ప్రోత్సాహక సబ్సిడీలు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రజక సంఘ ం రాష్ట్ర సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు మురళీకృష్ణ, మండల కార్యదర్శి రాముురాయల్, సహాయ కార్యదర్శి రామాంజినేయులు, రజక సంఘం నాయకులు నీలకంఠ, నాగరాజు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరందించాలి

ఆత్మకూరు : నియోజకవర్గవ్యాప్తంగా ఆయకట్టుకి నీరు అందించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చెరువులూ ఎండిపోయే స్థితికి చేరుకున్నాయన్నారు. ఇప్పటికైనా స్పందించి ఆయకట్టుకు నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీకాంత్, శివ, రామాంజనేయులు, ఓబులేసు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

ఉరవకొండ : బాధ్యతతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి సూచించారు. శుక్రవారం విడపనకల్లు మండల పరిధిలోని ఉండబండ, చీకులగురికి గ్రామాల్లోని సచివాలయాలు, పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి సచివాలయ పనిదినాల్లో తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నిర్లక్ష్యం చేయకూడదన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, శ్రీనివాసులు, మర్రిస్వామి, ఉమాశంకర్, సురేష్ యాదవ్, అశోక్, లాలెప్ప, తదితరులు పాల్గొన్నారు.

బాబు రాజేంద్రప్రసాద్‌రెడ్డికి సన్మానం

పెనుకొండ : వైసిపి సీనియర్ నాయకులు చల్లాపల్లి బాబు రాజేంద్రప్రసాద్‌రెడ్డికి శుక్రవారం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర పుష్పగుచ్ఛం అందజేసి దుశ్వాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ వాల్మీకుల సంక్షేమం కోసం నిత్యం శ్రమించిన పొగాకు రామచంద్రకి రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల అరెస్టు హేయం

పుట్టపర్తి రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారని పుట్టపర్తి జనసేన నాయకుల పై కేసులు బనాయించి అరెస్టు చేయడం హేయమైన చర్య అని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేన రాష్ట్ర నాయకులు చిలక మధుసూదన్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, రాష్ట్ర నాయకులు పత్తి చంద్రశేఖర్ తదితరులు స్థానిక కోర్టు వద్ద అరెస్టు అయిన జనసేన నాయకులను పరామర్శించారు. సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పుట్టపర్తి పోలీసులు జనసేన నాయకుల పట్ల కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారని, వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. అంతకు ముందు రోజు వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారని మరి వారి పైన ఎందుకు కేసులు బనాయించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతో పాటు ధర్మవరం టౌన్ కన్వీనర్ శ్యామ్, ప్రకాష్ రెడ్డి, పుట్టపర్తి నాయకులు బొగ్గరం శ్రీనివాసులు, కొత్తచెరువు బుక్కపట్నం జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి

ప్రజాశక్తి-గార్లదిన్నె

వర్షాభావం నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృషి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామేశ్వరి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయాధి కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షం కురిస్తే జులై నెలాఖరి వరకూ వేరుశనగ, కంది పంటలు సాగు చేయవచ్చున్నారు. అదేవిధంగా ఆగస్టులో వర్షం వస్తే చిరుధాన్యాలైన జొన్న, సజ్జ, కొర్ర, ఉలవ వంటి పంటల సాగుకు సిద్ధం కావాలన్నారు. చిరుధాన్యాల పంటలకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఎక్కువగా ఉందన్నారు. అదేవిధంగా క్రాప్ బీమా కూడా వర్తిస్తుందన్నారు. కాగా రైతులందరూ ఈనెల 25వతేదీలోపు పీఎం కిసాన్ కోసం ఇకెవైసి చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రవి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఎంపిపి వెంకటనారాయణ, హార్టికల్చర్ ఆఫీసర్ ధనుంజయ, వెటర్నరీ డాక్టర్ రమేష్, ఎఇఒ స్రవంతి, వీహెచ్‌ఎ ఆదినారాయణ, రైతులు పాల్గొన్నారు.

అనంతపురం : ఖరీఫ్ సాగుకు రైతుకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు ముంగిటకు చేర్చాలని అనంతపురం మండల వ్యవసాయ శాఖ అధికారిణి జె.శశికళ ఆదేశించారు. శుక్రవారం స్థానిక అనంత కృషీ భవన్‌లో ఛైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి అధ్యక్షతన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతుల పొలాల్లో మట్టి నమూనాల సేకరణ, సిసిఆర్ కార్డుల పంపిణీ, పి.ఎం కిసాన్ ఇకెవైసి, రసాయన ఎరువులు, వేరుశనగ విత్తనాలను పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాగా కిసాన్ డ్రోన్ల కోసం ఆసక్తి ఉన్న రైతులు ఇంటర్మీడియట్ అర్హత కలిగి, పాస్‌పోర్టు కలిగి ఉన్న వారికి 12 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు అలేఖ్య, మురళీకృష్ణ, ప్రసాద్, మండల వ్యవసాయ సలహామండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



గార్లదిన్నెలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామేశ్వరి

బుక్కరాయసముద్రం : ప్రస్తుతం విత్తేందుకు సమయం మించిపోతుండటంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఎంపిపి దాసరి సునీత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో అధ్యక్షులు పెద్ద కొండయ్య అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున వేరుశనగ సాగుకు అదును సమయం మించి పోతోందన్నారు. ఈనేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు. జడ్పిటిసి నీలం భాస్కర్ మాట్లాడుతూ కొంతమంది దళారులు రైతులను మోసం చేస్తున్నారన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ వచ్చేటట్టు చేస్తామని డబ్బులు వాసులు చేస్తున్నారన్నారు. అలాంటి వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు. రైతుభరోసా కేంద్రం ఇన్‌ఛార్జిలు క్రాప్ బుకింగ్ చేయించుకుంటేనే పంట నష్ట పరిహారం, బీమా వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాంగోపాల్, చదుళ్ల సర్పంచి శ్రీనివాసరెడ్డి, సభ్యులు రుషింగప్ప, కొండారెడ్డి, దాసరి నారాయణస్వామి, రేకులకుంట లక్ష్మీనారాయణ, హార్టికల్చర్ అధికారిణి శైలజ, డ్రిప్ అధికారిణి హరిత, మార్క్‌ఫెడ్ మేనేజర్ పిన్నేశ్వరి, మండల వ్యవసాయాధికారి శ్యాంసుందర్‌రెడ్డి, ఆదర్శ రైతులు, రైతు భరోసా కేంద్రాల ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : ఖరీఫ్ కాలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున రైతులు చిరుధాన్యాల పంటలపై దృష్టి సారించాలని గుత్తి ఎడిఎ వెంకటరాముడు సూచించారు. శుక్రవారం స్థానిక రైతుభరోసా కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందు వర్షాలతో అరకొరగా సాగైన పత్తి పంట వర్షాలు రాకపోవడంతో ఎండుదశకు చేరుకుందన్నారు. కావున రాబోయే రోజుల్లో రైతులు చిరుధాన్యాలైన కొర్ర, జొన్న, రాగి, అలసంద, పెసర, వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సలహామండలి ఛైర్మన్ శరఖారెడ్డి, మండల వ్యవసాయాధికారిణి మల్లీశ్వరి, సలహా మండలి సభ్యులు రైతులు పాల్గొన్నారు.



బుక్కరాయసముద్రంలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి సునీత

రాష్ట్రంలో ప్రజారంజక పాలన

ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

సిఎం జగన్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారంజక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నేమితాబాదు, తురకపల్లి గ్రామాల్లో సర్పంచి ఎన్.సుందరమ్మ, ఎంపిటిసి సుమలత ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తురకపల్లిలో వైసిపి నాయకులు ఎమ్మెల్యేకు వినూత్నంగా స్వాగతం పలికారు. ఎద్దులబండిపై ఊరేగించారు. అనంతరం గుంతకల్లు మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసమే సీఎం జగన్ నవరత్నాలను అమలు చేస్తున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ సునీలాయాదవ్, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జి.గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీరెడ్డి, హనుమంతురెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రంగస్వామిరెడ్డి, కుమార్, రవి, కౌన్సిలర్లు వరద, ఫారుక్, వాల్మీకి శివ, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి రూరల్ : మండలంలోని గన్నెవారిపల్లి-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు హర్షవర్ధన్‌రెడ్డి, సాయిప్రతాప్‌రెడ్డి హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి చేసింది శూన్యమన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన 4 ఏళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని వివరించారు. ముఖ్యంగా వాలంటీర్లు ఉదయాన్నే వెళ్లి పింఛన్లు అందజేసి ప్రజల మన్నలను పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణమ్మ, ఎంపిటిసి సగర రవికుమార్, వైసిపి నాయకులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎద్దుల బండిపై వస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్.

'మిషన్ రాయలసీమ' హామీ కరపత్రాలు విడుదల

పెనుకొండ : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన 'మిషన్ రాయలసీమ' హామీ కరపత్రాలను శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బికె పార్థసారథి విడుదల చేశారు. కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్ యాదవ్, అంబులెన్స్ రమేష్, పుల్లప్ప చౌదరి, పార్లమెంట్ కమిటీ సభ్యులు జావీద్ బాషా, బళ్లారి సుధాకర్, కురుబ శ్రీధర్, శ్రీకంఠాపురం అంజి, భూమయ్యగారిపల్లి అంజి, యువతేజ, పెనుకొండ శ్రీనివాస్, గోరంట్ల మండల తెలుగు యువత సభ్యులు నరేంద్ర రాయల్, మణిశేఖర్‌రెడ్డి, భరత్, బాలకృష్ణ, ఐటిడిసి కార్తీక్‌యాదవ్, గుట్టురు నాగరాజు, సానిపల్లి సూరి, కురుబవాండ్లపల్లి శేఖర్, అల్తాఫ్, జిరాక్స్ శీన, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

కళ్యాణదుర్గం : పట్టణంలోని జోగుబండ వీధిలో మౌలిక సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి గోపాల్, పట్టణ కార్యదర్శి ఓంకార్ మాట్లాడుతూ కాలనీలో 70 కుటుంబాలు జీవనం సాగిస్తున్నా విద్యుత్, తాగునీరు, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నంవించినా ఫలితం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆర్డీఓ కార్యాలయం ఎదుట వంటావార్పు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. స్పందించిన ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈఈలను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం వారు ఆర్డీఓ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

18న అధ్యాపకురాలి పోస్టుకు ఇంటర్వ్యూ

పెనుకొండ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తివిద్య కోర్సులో రెస్ట్ అధ్యాపకురాలి పోస్టుకు ఈ నెల 18వ తేదీ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి. బషీర్ అహమ్మద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. బిఎస్సీ నర్సింగ్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు మంగళవారం ఉదయం 11 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో పాటు 3 సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకొని కళాశాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.